క్లుప్తంగా

ఆర్థికసాయం



చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్‌కు చెందిన చెరుకు కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులను పరామర్శించి బీఆర్‌ఎస్ మండల నాయకులు అమ్మ రాజేష్ రూ.50 కిలోల బియ్యం, రూ.3 వేల ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ పత్తినాయక్, మాజీ జెడ్పీటీసీ బుర్రి తిరుపతి, మండల బాధ్యులు బాల్నె వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీ సునీతసాయిలు, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఐలయ్య, తిరుపతి, సదయ్య, నాగన్న, రమేష్, తదితరులు ఉన్నారు.

శ్రీమహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

నర్సంపేట: స్థానిక వడ బలిజ సంఘం ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు మునీశ్వర్, అధ్యక్షుడు మహదేవుని రాజవీరుల సమక్షంలో పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద శనివారం శ్రీమహాత్మా బసవేశ్వర 890వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాన ఉమామహేశ్వర్, కొండూరు లింగయ్య, మహదేవుని జగదీష్, సంపత్, కిశోర్, పవన్, నాగేందర్, రాజు, రాము, రవీందర్, రమేష్, ర మేష్, రవీందర్‌రావు, శ్రీనివాస్, రాజేందర్, బా బురావు, యాకుబ్‌రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

మండలంలో 28,420 మంది ఓటర్లు

గీసుకొండ: గీసుకొండ రూరల్ మండలంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మొత్తం 28,420 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. బొడ్డుచింతలపల్లిలో 1062, మనుగొండలో 1834, చంద్రయ్యపల్లిలో 500, ఎలుకుర్తిలో 3,539, ఆరెపల్లిలో 707, అనంతారంలో 707 మంది ఉన్నారు. అలాగే మచ్చాపూర్‌లో 2,436, గీసుకొండలో 3,176, కొనాయమాకులలో 900, వంచనగిరిలో 2,969, గంగదేవిపల్లిలో 1096, కొమ్మాలలో 3,533, విశ్వనాధపురంలో 1,794, మరియపురంలో 727, ఊకల్‌లో 1,552, శాయంపేటలో 1,888 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 15వ డివిజన్‌లో మొత్తం 11,185 మంది ఓటర్లు ఉండగా అందులో మొగిలిచర్లలో 4,893, గొర్రెకుంటలో 4,116, రెడ్డిపాలెంలో 875, పోతరాజుపల్లిలో 1,301 మంది ఓటర్లు ఉన్నారు. 16వ డివిజన్‌లో 11,518 మంది ఓటర్లు ఉండగా అందులో జాన్‌పాకలో 1294, కీర్తినగర్, గరీబ్‌నగర్‌లో కలిపి 4,714, ధర్మారంలో 5,510 మంది ఓటర్లు ఉన్నారు.

ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపండి



సంగెం: ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపాలని ఎంసీపీఐయూ మండల కార్యదర్శి ఇస్మాయిల్ విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని గవిచర్లలో ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బీఎల్‌ఎఫ్ బలపరిచిన కొత్తపల్లి సావిత్రి కంప్యూటర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గోనే రాంచందర్, రౌతు శ్రీనివాస్, ఈర్య, బుచ్చయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చేయూత

రాయపర్తి: అనారోగ్య సమస్యతో బాధపడుతున్న మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మొరుపోజు ఉపేంద్రను శనివారం ఎస్‌ఆర్‌ఆర్ ఇన్ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ స భ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సాయం అందించి చేయూతనందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చిర్ర వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి 1 క్వింటా బియ్యంతోపాటు రూ.5వేలు అందించారు. లేతాకుల మధూకర్‌రెడ్డి, అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పార్టీల ప్రచార జోరు

రాయపర్తి: మండలకేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ప్రచారం చివరి రోజు కావడంతో జోరుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. పెర్కవేడులో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మైలారంలో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు.

కార్పొరేట్‌కు కొమ్ముకాస్తున్న మోదీ

నర్సంపేట: కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాసే మోదీ కావాలా పేదల పక్షాన నిలబడే రాహుల్‌గాంధీ కావాలా ప్రజలే ఆలోచన చేయాలని పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అధ్యక్షతన శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ గత పదేళ్లలో మోదీ పాలనలో రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. దేశాన్ని అప్పుల పాలు చేసిన మోదీకి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, వినోద, అంజలి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మసూద్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు డిష్ బాబా పాల్గొన్నారు. అలాగే 10వ వార్డులో నర్సంపేట కాంగ్రెస్ కార్యదర్శి రవికుమార్ ఇంటింటి ప్రచారం చేపట్టారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మతోన్మాద బీజేపీని ఓడించాలి

మతోన్మాద బీజేపీని ఓడించి మహబూబాబాద్ పార్లమెంట్ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ చేతిగుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య కోరారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పదేళ్లలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఈసారి 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని



మోటారు సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న సీహెచ్.రంగయ్య

బహిరంగంగా మాట్లాడుతున్నారన్నారు. మతాలు, భావోద్వేగాలతో ప్రజల మధ్య అనైక్యతను పెంపొందిస్తూ ఇన్ని రోజులు పబ్బం గడుపుకున్న బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, నాయకులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు బాలకృష్ణ, రాజు, మండల అశోక్, సంజీవ, నాయకులు ఆంజనేయులు, ఇప్ప సతీష్, రమేష్, ఎండి.ఫరీదా, విజయ, అనిల్, జగన్నాథం, కార్తీక్, నాగమణి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

కోళ్లఫారానికి మిషన్ భగీరథ నీళ్లు

- సాయిరెడ్డిపల్లిలో నీటిఎద్దడి

నల్లబెల్లి: రేలకుంట శివారులో ఉన్న కోళ్లఫారానికి ఓ వ్యక్తి అక్రమంగా మిషన్ భగీరథ నీటిని వినియోగించుకుంటున్నాడు. రేలకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని సాయిరెడ్డిపల్లి గ్రామానికి సుమారుగా రెండేళ్లకుపైగా మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడంలేదు. వారు బావిలోని కలుషిత నీటిని తాగుతున్నారు. ఎందుకు తాగునీరు అందలేదని ఇంజనీరింగ్ అధికారులు ఇన్నాళ్లు తలలు పట్టుకున్నారు. గ్రామస్తులు మెయిన్ పైపులైన్ వెంబడి నిశితంగా పరిశీలించారు. ఈ క్రమంలో రంగాపురానికి చెందిన దూళ్లపల్లి రవీందర్ తన కోళ్లఫారానికి అక్రమంగా నీటిని వినియోగించడాన్ని గుర్తించారు.



కోళ్లఫారానికి అక్రమంగా వినియోగిస్తున్న నీటిని చూపిస్తున్న గ్రామస్తులు

వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. అక్రమ నీటి వినియోగాన్ని అరికడుతూ నీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూస్తా



సాయిరెడ్డిపల్లి గ్రామానికి మంచినీటి సరఫరా సక్రమంగా జరగడంలేదనే విషయం వాస్తవం. కోళ్లఫాం యజమాని నీటి చౌర్యానికి పాల్పడుతున్న విషయం మా దృష్టికి రాలేదు. గ్రామాన్ని సందర్శించి సమస్యను తెలుసుకుంటాం. సాయిరెడ్డిపల్లి గ్రామస్తుల నీటి కష్టాలను తీరుస్తాం.

– కూచన ప్రకాశ్, మండల పంచాయతీ అధికారి, నల్లబెల్లి

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



చెన్నారావుపేట : కాంగ్రెస్ పార్టీలో చేరిన సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి



గీసుకొండ : కొండా మురళి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రాధాబాయి, చిన్ని దంపతులు

ఖానాపురం: మండలంలోని బుధరావుపేటకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చెడిపాక ఉపేందర్ ఆధ్వర్యంలో మాధవరెడ్డి సమక్షంలో చేరికలు జరిగాయి. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు జగన్‌మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండలంలోని నందిగామకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. నందిగామ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిలి మోహన్, మండల మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు, గ్రామ యూత్ అధ్యక్షుడు మర్రి నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తేజవత్ సమ్మయ్య నాయక్, మాజీ సర్పంచులు దూడల సుమన్, తేజవత్ రాదాబాయిలతో పాటు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో రామకొండు, పవన్, సుధాకర్, మహేందర్, భాస్కర్, భూక్యగణేష్, శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ దంపతులు

గీసుకొండ: మండలంలోని కొనాయమాకులకు చెందిన బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ డోలె రాధాబాయి, ఆమె భర్త చిన్ని శనివారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. హనుమకొండలోని కొండా మురళి నివాసంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు నవీన్‌రాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరగా తమతో పాటు గ్రామానికి చెందిన 25 కుటుంబాల వారు చేరినట్లు చిన్ని తెలిపారు.

చెన్నారావుపేట: పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డితో పాటు పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండలాల అధ్యక్షులు బక్కి అశోక్, భూక్య గోపాల్‌నాయక్, రాంబాబు, నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి, పాల్గొన్నారు.

ఆలయంలో అర్ధ మాలధారణ

నర్సంపేట: పట్టణంలోని శ్రీధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో శనివారం ఆంజనేయస్వామి 21రోజుల అర్ధ మాలధారణ నిర్వహించారు. కార్యక్రమానికి విజయవాడ గురుస్వామి దుర్గాప్రసాద్‌స్వామిజీ 1300 మందికి మాలధారణ చేశారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ఆంజనేయస్వామి భక్తులకు ఆంజనేయస్వామి జన్మ రహస్యంతో నియమ నిబంధనలు వివరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బొద్దుల దివాకర్, చంద్రశేఖర్‌గుప్తా, రవీందర్, శ్రీరాంఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, వీరలింగం, వెంకటేశ్వర్లు, పిన్న రామనాథం, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, కొమురయ్య, రాజు, ప్రభాకర్, ఆలయ కమిటీ, ఆలయ అర్చకులు దినేష్‌మిశ్రా పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలు కల్పించాలి

నర్సంపేట: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలు కల్పించాలని స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్ కోరారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఓటింగ్‌లో పాల్గొనే ప్రతి ఓటరుకు మంచినీరు, టెంట్లు, వైద్య సదుపాయం, వడదెబ్బ తాకకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రాజశేఖర్, కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, సత్యనారాయణ, కన్స్యూమర్ ఫోరం ప్రతినిధి సారంగం, సభ్యుడు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: దేశపౌరుడిగా ఓటు వినియోగించుకోవడం కర్తవ్యమని నచ్చిన అభ్యర్థికి గానీ నచ్చకుంటే నోటాకు గాని ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయాలని జిల్లా స్వచ్ఛంద సంఘాల అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఎన్నికలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వినియోగదారుల మండలి కార్యదర్శి ఈగ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సారంగం, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు బెజ్జంకి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: మాట్లాడుతున్న సుదర్శన్‌గౌడ్

మార్పుకోరి ఓటేస్తే ఆగమయ్యారు



దుగ్గొండి: మాట్లాడుతున్న జెడ్పీ వైస్‌చైర్మన్



ఖానాపురం : ప్రచారం చేస్తున్న ఎంపీపీ ప్రకాశ్

దుగ్గొండి: తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రలోభాలకు ఆశపడి, మార్పు కోరి ఓటేస్తే అన్నదాతలు ఆగమై అరిగోస పడుతున్నారని జెడ్పీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మండలంలోని చాపలబండలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ పక్షాన పోరాటం చేయడానికి మహబూబాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, పిండి కుమారస్వామి, తిరుపతిరెడ్డి, ఉమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

ఖానాపురం: మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితను గెలిపించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. మండలంలోని బుధరావుపేట, ఐనపల్లితో పాటు పలు గ్రామాల్లో కవిత గెలుపు కోసం శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, రాంనర్సింహారెడ్డి, నాగరాజు, మౌలాన, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

నర్సంపేట రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కొడారి రవిలు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాలోతు కవితను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సమన్యాయం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

పర్వతగిరి : కాంగ్రెస్ పార్టీతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, ఎంపీటీసీలు బొట్ల మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అరూరి రమేశ్‌కు గుణపాఠం చెప్పాలి

వర్ధన్నపేట: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే బతుకుతున్నామని, అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలని ప్రధాని మోదీ చూస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వర్ధన్నపేటలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. రంగులు, వేషం మార్చి ఓట్లు అడగడానికి వస్తున్న అరూరి రమేశ్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మునిసిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పోశాల వెంకన్న, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

పర్వతగిరి : ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, సీపీఎం నాయకుడు మాదాసి యాకూబ్‌లు కోరారు. మండల కేంద్రంలో సీపీఎం, ఆర్‌ఎస్‌పీ వామపక్ష పార్టీల సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జిల్లా రమేష్, పొడేటి దయాకర్, రంపే రాములు, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



రాయపర్తి: మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

గీసుకొండ: వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ జిల్లా నాయకుడు గోదాసి చిన్న(రాజ్‌కుమార్) ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కోటమైసమ్మ ఆలయంలో పూజలు చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అండదండలతో కావ్య గెలుపుకోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా చిన్న తెలిపారు. నాయకులు గోదాసి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

సంగెం: వరంగల్ ఎంపీగా కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామశాఖ అధ్యక్షుడు నల్లకుంట్ల రవీందర్ కోరారు. శనివారం మండలంలోని గాంధీనగర్‌లో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆళ్ల మధు, పొన్నర్సు నగేష్, కిష్టయ్య, మల్లయ్య, నవీన్, నారాయణ, అమరలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి

రాయపర్తి: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే పేద ప్రజల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం వరంగల్ ఎంపీగా కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ మండలంలోని కొండాపురం, మైలారం, కాట్రపల్లి, మహబూబ్‌నగర్, రాయపర్తి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో తొర్రూరు బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండలపార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, సరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎనగందుల మురళి, మల్లయ్య, వనజారాణి, రమేష్, అఫ్రోజ్, మచ్చ రమేష్, ఎల్లారెడ్డి, నరేందర్‌రావు, పాల్గొన్నారు.




పర్వతగిరి : మాట్లాడుతున్న వల్లందాస్ కుమార్


కడియం కావ్యకే మా మద్దతు

వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలిచిన కడియం కావ్యకే మా మద్దతు తెలుపుతున్నట్లు దళిత జనసంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కడియం కావ్యతోపాటు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

‘అరూరి’ని గెలిపించాలని ప్రచారం



వర్ధన్నపేట: కట్ర్యాలలో ప్రచారం చేస్తున్న సతీష్



సంగెం : గవిచర్లలో ప్రచారం చేస్తున్న డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి

వర్ధన్నపేట: ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ తరపున వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం కట్ర్యాలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జడ సతీష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో చిర్ర రాకేష్, నాంపెల్లి కుమార్‌రాజు, చేవెళ్ల రాజు, వడ్డే దేవేందర్, మునిగడప నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగెం: అవినీతికి తావులేకుండా మచ్చలేని సుపరిపాలన అందిస్తున్న ప్రధాని మోదీని మూడోసారి ప్రధానిని చేసేందుకు పార్టీలకతీతంగా మద్దతు పలకాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గవిచర్లలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిశారు. కుమారస్వామి, కరుణాకర్, వీరయ్య, వెంకన్న, ఎల్లగౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

మూడు టిప్పర్లు, ఒక ట్రాక్టర్ సీజ్

సంగెం: అనుమతులు లేకుండా అక్రమంగా మొరం, మట్టి తవ్వకాలు జరుపుతున్న టిప్పర్లు, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై ఎల్. నరేష్ తెలిపారు. మండలంలోని గవిచర్ల రాయనికుంటలో ఎలాంటి అనుమతులు లేకుండా పొక్లెయినర్‌తో మట్టి తవ్వకాలు జరుపుతూ ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుండగా పర్వతగిరి సీఐ శ్రీనివాస్ ఒక ట్రాక్టర్‌ను పట్టుకుని సంగెం పోలీస్‌స్టేషన్‌ను తరలించారన్నారు. మండలంలని నల్లబెల్లి ఊరచెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇటాచీతో మొరం తవ్వకాలు జరుపుతుండగా మూడు టిప్పర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సంగెం: మండలంలోని గవిచర్లలోని మోడల్ జూనియర్ కళాశాలలో 2024–25 వార్షిక సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ముజీబుర్ రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ ఇంగ్లిష్ మీడియంలో బోధించడం జరుగుతుందన్నారు. ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉన్నాయన్నారు. మండలానికి చెందిన 2024లో పదో తరగతిలో ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు. ఇతర మండలాల విద్యార్థులు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వెబ్‌సైట్‌లో ఈ నెల 25 వరకు దరఖాస్తులు పూర్తి చేయాలని కోరారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింట్ అవుట్, ఇంటర్నెట్ మెమో, కులధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను జతచేసి గవిచర్ల మోడల్ స్కూల్‌లో అందించాలన్నారు.విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి ఆయన కోరారు.

ఖానాపురం: మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో 160 సీట్లు ఉన్నాయని, ఎంపీసీలో 40, 40, బైపీసీలో 40, సీఈసీ 40లో సీట్లు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థినులకు ఉచితంగా బస్సుసౌకర్యం ఉందన్నారు. ఈనెల 31లోపు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

శాంతిభద్రతల రక్షణే ధ్యేయం



పర్వతగిరి: కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



గీసుకొండలో..

పర్వతగిరి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసుశాఖ ప్రణాళికాయుతంగా పని చేస్తుందని పర్వతగిరి సీఐ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల్లో ధైర్యం కల్పించేలా కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని అన్నారు. కార్యక్రమంలో పర్వతగిరి, ఐనవోలు, సంగెం ఎస్సైలు వెంకన్న, అనిల్‌కుమార్, నరేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సంగెం: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పర్వతగిరి సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం సంగెం మండలంలోని మొండ్రాయి, ముమ్మడివరం, గొల్లపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎలాంటి అలజడులు, గొడవలు లేకుండా శాంతియుతంగా ఉండేలా అన్ని వర్గాలవారు సహకరించాలన్నారు. ఎస్సై ఎల్.నరేష్, ఏఎస్సై సీతారాములు, సిబ్బంది పాల్గొన్నారు.

గీసుకొండ: మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న మొగిలిచర్ల, ధర్మారం గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరుతూ పోలీసులు శనివారం కవాతు నిర్వహించారు. బీఎస్‌ఎఫ్ కేంద్ర బలగాలతో కలిసి సీఐ ఎల్.పవన్‌కుమార్, ఎస్సై షేక్ జానీ బాషా కవాతులో పాల్గొన్నారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

డి. రాజు యాదవ్ (S.R) : 9502950309
పి. చంద్రశేఖర్ (A.C.O) : 8074606274